తెలుగు సాహిత్యానికి సినారె సేవలు చిరస్మరణీయం

- పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యం, వాసుదేవ్

మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు గజవెల్లి సత్యం

రామగిరి, జూలై 29: తెలుగు సాహిత్యానికి సింగిరెడ్డి నారాయణరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదా వాసుదేవ్ కొనియాడారు. నల్లగొండలోని పెన్షనర్స్ జిల్లా భవనంలో సోమవారం నిర్వహించిన సినారె జయంతి ఉత్సవాల్లో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సినారె సాహిత్యం, ఆయన రాసిన సినిమా పాటలపై పెన్షనర్స్‌కు లిఖిత పూర్వక పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుకవిగా, సాహితీ వేత్తగా సినారె తెలుగు జాతికి అందించిన రచనలు మరువలేనివన్నారు. ఆయన రాసిన 'విశ్వంభర కావ్యానికి 1998లో జ్ఞానపీఠ్ పురస్కారం లభించిందన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు జెల్లా పుల్లయ్య, ఎస్.రవి ప్రసాద్, చొల్లెటి ప్రభాకర్, నీరజ, పద్మకుమారి, బి.మోహన్‌రావు పాల్గొన్నారు.

విశ్వకర్మ తేజస్విని ఆధ్వర్యంలో...

నల్లగొండలోని ఆదర్శకాలనీలో గల విశ్వకర్మ తేజస్విని కార్యాలయంలో సినారె చిత్రపటానికి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పెందోట సోము పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాఘవాచారి, రామకృష్ణచార్యులు పాల్గొన్నారు.

సంప్రదాయ అర్చకత్వాన్ని కొనసాగించాలి

- అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవశర్మ

కార్యక్రమంలో పాల్గొన్న అర్చకులు

నార్కట్‌పల్లి, జూలై 29 : పూర్వం నుంచి కొనసాగుతున్న సంప్రదాయ అర్చకత్వాన్ని ముందు తరాలకు అందించేందుకు కృషి చేయాలని అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ అన్నారు. మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో సోమేశ్వర శివజ్ఞాన పీఠం వద్ద నిర్వహిస్తున్న జాతీయ శైవాగమ సదస్సు సోమవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వాసుదేవశర్మ మాట్లాడుతూ శైవాగమ సంప్రదాయ వైభవాలను వివరించారు. చెర్వుగట్టు ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ అధ్యక్షతన జరిగిన సదస్సులో వివిధ ప్రాంతాలకు చెందిన అర్చకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర

సమావేశంలో మాట్లాడుతున్న ధర్మేంద్ర

రామగిరి, జూలై 29: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నదని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర విమర్శించారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో మేధస్సు కలిగిన యువత మనదేశంలో ఉన్నారని, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించక పోవడంతో వారు పెడదారి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టోలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి.. నేడు ఆ హామీని విస్మరిస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా జాబ్ క్యాలెండర్ విడులద చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పాలని సూచించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, నాయకులు షరీఫ్, మల్ల నవీన్, కట్కూరి లింగస్వామి, మల్లేశ్ రాజు పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక ప్రయోజనాలు

- కేవీకే కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు

రైతులకు నారు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు

త్రిపురారం, జూలై 29 : పంట మార్పిడి పద్ధతి వల్ల రైతులకు అధిక ప్రయోజనాలు కలుగుతాయని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి సీజన్‌లో ఒకే రకమైన పంట పండించడం వల్ల దిగుబడి తగ్గుతుందని, పురుగుల ఉధృతి పెరుగుతుందని, నేలసారం తగ్గడం వల్ల రైతులు నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం రైతులకు కూరగాయలు, మిర్చి, బంతి, నార్లను అందించారు. కార్యక్రమంలో అంజనపల్లి, ఉట్కూరు, దుగ్గేపల్లి గ్రామాలకు చెందిన రైతులతోపాటు బెంగుళూరుకు చెందిన శాస్త్రవేత్తలు రామ్మూర్తి, రమేశ్, చరణ్, కేవీకే శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ శ్రీను

కట్టంగూర్, జూలై 29 : సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఎన్.శ్రీను సూచించారు. సోమవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఇతరులతో పంచుకోవద్దన్నారు. ఫోన్‌లలో వచ్చే ఓటీపీ ఎవరికీ చెప్పవద్దని, పేటీఎం, గూగుల్ ప్లే, ఫోన్‌పే, కేవైసీని అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించ వద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
AL 3718 IL 260 WB
BS IV 2019 Model
TS04UC8989
Deal No : AVK01517D
Cell No. 9959445310
D No.797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad-508206

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపులి : 9182777638

సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

- తాగునీటి నెపంతో ఖమ్మం జిల్లాకు నీటిని తరలించినా స్పందించని జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు
- మాజీ ఎమ్మెల్యే భగత్‌కుమార్

మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, జూలై 29 : శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వదర నీరు వస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ కోరారు. సోమవారం నమస్తే తెలంగాణతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత నల్లగొండ జిల్లా రైతాంగానికి 2014కు ముందున్న రోజులు వచ్చాయన్నారు. వానకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా నేటికీ సాగర్ ఎడమ కాల్వ కింద ఉన్న ఆయకట్టుకు నీటిని విడుదల చేసే విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఇటీవల కృష్ణానది ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ఆల్మెట్టి మొదలు శ్రీశైలం వరకు ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయని పేర్కొన్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 4.5 లక్షల క్యూసెక్కుల వరద వస్తుంటే శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు 1.40 లక్షల క్యూసెక్కుల వరదనీరు విడుదల చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ వరద మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. వరద ఇలాగే కొనసాగితే వారం రోజుల్లోనే సాగర్ ప్రాజెక్టు నిండే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం ఆయకట్టులో రైతులు బోరుబావులకింద వరినాట్లు వేస్తున్నందున కాల్వకు నీటిని విడుదల చేసి నారుమళ్లను కాపాడాలని పేర్కొన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

మంత్రి, ఎమ్మెల్యేలకు వ్యవసాయంపై అవగాహన లేదు

నల్లగొండ జిల్లా ప్రజలు, రైతుల ప్రయోజనాలను కాపాడటంలో జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపీ పూర్తిగా విఫలమయ్యారని భగత్ విమర్శించారు. ఖమ్మం జిల్లా రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు పాటుపడుతూ నాలుగు రోజుల క్రితం సాగర్ ఎడమ కాల్వ తూములు బంద్ పెట్టి, పోలీసుల పహరాతో కృష్ణా జలాలను ఖమ్మం జిల్లా పాలేరుకు తీసుకెళ్తుంటే ఎమ్మెల్యేలు, మంత్రులు నోరు మొదపకపోవడం సిగ్గు చేటన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వ్యవసాయంపై అసలు అవగాహనే లేదన్నారు. జిల్లా అభివృద్ధి, ఎడమ కాల్వ పరిధిలోని రైతులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని అన్ని మేజర్ కాల్వలకు నీటిని విడుదల చేయించాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం

నార్కట్‌పల్లి, జూలై 29 : మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు బాసాని లక్ష్మణ్ సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామానికి వెళ్లి లక్ష్మణ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బద్దం రాంరెడ్డి, భరత్ గౌడ్, కొమ్ము గిరి ఉన్నారు.

కృష్ణా వెనుక జలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీటీ

చందంపేట(నేరేడుగొమ్ము), జూలై 29 : నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో పెరుగుతుండడంతో కృష్ణా వెనుక జలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ తాసీల్దార్ అయ్యూబ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాగర్ జలాశయంలో నీటి మట్టం పెరిగితే కృష్ణా వెనుక జలాలు కూడా క్రమంగా పెరిగే అవకాశం ఉందని, నేరేడుగొమ్ము మండలంలోని వైజాక్ కాలనీ, తూర్పుతండా, బుగ్గతండా, కాచరాజుపల్లి, సుద్దబాయితండా, మోసంగడ్డతండా, పెద్ద మునిగల్, చిన్నమునిగల్ గ్రామాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వైజాక్ కాలనీవాసులు, మత్స్యకారులు కృష్ణా వెనుక జలాల్లోకి చేపల వేటకు వెళ్లకూడదని, మరబోట్లను తీసుకెళ్లవద్దని ఆయన హెచ్చరించారు.

చర్చి నిర్మాణానికి విరాళం

తిరుమలగిరి (సాగర్), జూలై 29: మండలంలోని నాయకునితండా గ్రామంలో చర్చి నిర్మాణానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి సోమవారం రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం మండలంలోని నెల్లికల్లు గ్రామానికి చెందిన నలుగురు పేదలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరావత్ మునినాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ

శాలిగౌరారం, జూలై 29 : మండలంలోని మాదారం కలాన్ గ్రామంలో ఆదివారం రాత్రి 8 వాహనాల బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు ఉన్న బ్యాటరీతో పాటు గ్రామానికి చెందిన నోముల వెంకన్న, నోముల రవికుమార్, లక్ష్మణ్, దాసరి వెంకన్న, శారదమ్మ, అంబాల సాయికి చెందిన ట్రాక్టర్ల బ్యాటరీలు, మామిడి మహేశ్‌కు చెందిన ఆటో బ్యాటరీ చోరీకి గురైంది. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మునుగోడు, జూలై 29 : మండల కేంద్రానికి చెందిన పలువురు బాధితులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, సాగర్ల లింగస్వామి, పందుల భాస్కర్, మిర్యాల వెంకన్న, జితేందర్‌రెడ్డి, ఆరేళ్ల సైదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటపాక కృష్ణ

నకిరేకల్, జూలై 29 : నకిరేకల్‌లోని ఎస్సీ, బీసీ బాలికల ప్రభుత్వ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటపాక కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టళ్ల సర్వేలో భాగంగా సోమవారం నకిరేకల్‌లోని ఎస్సీ, బీసీ బాలికల హాస్టళ్లను ఆయన సందర్శించారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దె భవనాల్లో అరకొర వసతులతో బాలికలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుధీర్, ఏర్పుల నరేశ్, వి.నాగార్జున పాల్గొన్నారు.

అంజయ్య కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి సిద్ధార్థ పరామర్శ

మిర్యాలగూడ, జూలై 29: వేములపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పందిరి ప్రతాప్(60) తలకు తీవ్ర గాయం కావడంతో కొంత కాలంగా సూర్యాపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ గ్రామానికి వెళ్లి ప్రతాప్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, నాయకులు చిర్ర మల్లయ్యయాదవ్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కట్టా మల్లేశ్‌గౌడ్, జెర్రిపోతుల రాములుగౌడ్, మిరియాల మధుసూదన్, అమిరెడ్డి శేఖర్‌రెడ్డి, నంద్యాల శ్రీరాంరెడ్డి, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, దైద జాన్సన్, నాగవెల్లి శంకర్, పందిరి శ్రీనివాస్, రామకృష్ణ, పుట్టల సందీప్, పౌల్, యాదగిరి, రాములు ఉన్నారు.

అంజయ్య కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడుకు చెందిన అంగరాజు అంజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ సోమవారం అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాలారపు సత్యనారాయణ, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్, నాయకులు తిరంశెట్టి కోటేశ్వర్‌రావు, బంటు నాగయ్య, పి.రవి, రేనయ్య, రవీందర్ ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నాగేశ్ కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న ముచ్చర్ల శ్రీకాంత్

పెద్దఅడిశర్లపల్లి, జూలై 29 : ఇటీవల ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి యాదాద్రి ఇన్‌ఫ్రా చైర్మన్ ముచ్చర్ల శ్రీకాంత్ అండగా నిలిచారు. మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన నాగేశ్ ఆర్థిక ఇబ్బందులతో గతేడాది ఆత్మహత్య చేసుకున్నాడు. దాంతో అతడి భార్య, ఇద్దరు పిల్లలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ముచ్చర్ల శ్రీకాంత్ సోమవారం ఆ కుటుంబానికి రూ. 50వేల ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్‌లోనూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్‌నాయక్, భూరం గురువయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ కళాకారులకు సన్మానం

పులి కృష్ణమూర్తిని సన్మానిస్తున్న దైవజ్ఞశర్మ

మిర్యాలగూడ, జూలై 29 : పద్య, సాంఘిక నాటికల్లో నటించడంతో పాటు ఆయా రంగాల్లో విషేష కృషి చేసిన కళాకారులకు సోమవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో శివానిఆర్ట్స్ వారు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞశర్మ పాల్గొని మిర్యాలగూడ కళాకారులు పులి కృష్ణమూర్తి, ఉల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మలను ఘనంగా సన్మానించి, బహుమతులు అందించారు. కార్యక్రమంలో బాపనపల్లి పరమేశ్, తడకమళ రామచంద్రరావు పాల్గొన్నారు.

నరసింహాచార్యులుకు గుర్రం జాషువా అవార్డు

నరసింహాచార్యులుకు అవార్డు అందిస్తున్న నిర్వాహకులు

నార్కట్‌పల్లి, జూలై 29 : మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన ఉత్తరపల్లి నరసింహాచార్యులకు ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వారు గుర్రం జాషువా, అర్చక పౌరోహిత్యంలో సేవారత్న అవార్డులు అందించింది. సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలి ఎన్‌జీఓ కల్యాణ మండపంలో నిర్వహించిన గుర్రం జాషువా 53వ వర్ధంతి కార్యక్రమంలో సేవా రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందించారు. నరసింహాచార్యులు అర్చక పౌరోహిత్యంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పెద్దింటి యోహన్యం అవార్డు అందించారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- బీజేపీ నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్‌యాదవ్

కొండమల్లేపల్లి, జూలై 29 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని బీజేపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నక్క వెంకటేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీటీసీ చెనగోని శివగౌడ్, పార్టీ ఉపాధ్యక్షుడు పాక నగేశ్, కుంభం గిరి, జంగటి మల్లేశ్, భూతరాజు భరత్‌కుమార్ పాల్గొన్నారు.

అంధకారంలో అంబేద్కర్ చౌరస్తా

చౌరస్తా వద్ద వెలగని హైమాస్ట్ లైట్లు

కొండమల్లేపల్లి, జూలై 29 : కొండమల్లేపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న హైమాస్ట్ లైట్లు వెలుగక పోవడంతో నాలుగు రోడ్ల కూడలి వద్ద అంధకారం నెలకొంది. చౌరస్తా వద్ద ఉన్న హైమాస్ట్ లైట్ల మెయిన్ ఫీజ్ చెడిపోయి 15 రోజులు అవుతున్నా విద్యుత్‌శాఖ అధికారులు గానీ, గ్రామపంచాయతీ సిబ్బంది గానీ పట్టించుకోవడం లేదు. అంబేద్కర్ చౌరస్తా నాలుగు రోడ్ల కూడలి కావడంతో అర్ధరాత్రి వరకు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. లైట్లు వెలుగక చీకటి నెలకొనడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు. చీకట్లో రోడ్డు దాటేవారు కనిపించక పోవడంతో వాహనాలు వారిని ఢీకొని వెళ్లే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి లైట్లు వెలుగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మహేశ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

దివంగత ఆర్మీ జవాన్ మహేశ్‌కు ఎమ్మెల్సీ నివాళి

హాలియా, జూలై 29 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ ఈరేటి మహేశ్ చిత్రపటానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి నివాళులర్పించారు. సోమవారం సాయంత్రం ఆయన మండలంలోని మదారిగూడెం గ్రామానికి వెళ్లి మహేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఆవుల పురుశోత్తం, అల్లి పెద్దిరాజు, వర్రా వెంకట్‌రెడ్డి, బెడుదూరి వెంకట్‌రెడ్డి, మనాది పురుశోత్తం, అంజత్‌ఖాన్, షరీఫ్, రావులపాటి ఎల్లయ్య, మార్క్ ఉన్నారు.

పోలీస్ అమరుడు నాగరాజు సేవలు చిరస్మరణీయం

- ఎమ్మెల్యే వీరేశం

నాగరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, జూలై 29 : విధి నిర్వహణలో అమరుడైన కానిస్టేబుల్ నాగరాజు సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన చౌగోని నాగరాజు 41వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. నాగరాజు తన ప్రాణాలను లెక్క చేయకుండా దేశ భద్రత కోసం ఉగ్రవాదులను తుద ముట్టించాడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, నాయకులు పెద్ది సక్కయ్య, బెజవాడ సైదులు, మర్రి రాజు, చౌగోని శ్రీమన్నారాయణ, అంజన్‌కుమార్, వెంకట్‌రెడ్డి, లతీఫ్‌ఖాన్, మర్రి రాజు, గోపగాని పాండు పాల్గొన్నారు.

మనో సంద్రాన గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న వేణుసంకోజు, రచయితలు, కవులు

సామాజిక స్పృహ కలిగిన కవి రఘువీర్ ప్రతాప్

- సాహితీ వేత్త వేణు సంకోజు

రామగిరి, జూలై 29: సాహిత్యం, సామాజిక స్పృహతో ప్రజాచైతన్యానికి దోహదం చేసేలా రఘువీర్ ప్రతాప్ రచనలు ఉండడం గొప్ప విషయమని దాశరథి అవార్డు గ్రహీత, సాహితీవేత్త వేణు సంకోజు అన్నారు. నల్లగొండకు చెందిన రచయిత, కవి రఘువీర్ ప్రతాప్ రచించిన 'మనో సంద్రాన' గ్రంథాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల పక్షాన నిలబడి కవిత్వం రాసిన వారే నిజమైన కవులని పేర్కొన్నారు. కవులు వీవీ.రాఘవరెడ్డి, పెద్దూరి వెంకటదాసు మాట్లాడుతూ రఘువీర్ ప్రతాప్ కవితలను ప్రశంసించారు. అనంతరం గ్రంథ రచయిత రఘువీర్ ప్రతాప్,జ్యోస్నాదేవి దంపతులను ఘనంగా సన్మానించారు. ఎన్జీ కళాశాల తెలుగు విభాగం అధిపతి తండు కృష్ణకౌండిన్య అధ్యక్షతన జరిగిన సభలో సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి సాగర్ల సత్తయ్య, విశ్వకర్మ తేజస్విని వ్యవస్థాపకుడు పెందోట సోము, కవులు, రచయితలు బెల్లి యాదయ్య, కొల్లోజు కనకాచారి,